**Programme on "Self Defence Techniques for Girl Students" on 28-03-2022**

# "సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ఫర్ గర్ల్ స్టూడెంట్స్" పై ప్రత్యేక కార్యక్రమం

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-4 (బాలికలు) ఆధ్వర్యంలో వర్శిటీ విద్యార్థినులకు "సెల్ఫ్ డిఫెన్స్ ఫర్ గర్ల్స్ స్టూడెంట్స్" అన్న అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ, రిజిస్ట్రార్ డా. ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిల ఆదేశాల మేరకు నారాయణగురు భవనంలో మార్షల్ ఆర్ట్స్‌లో నిపుణులైన పోలీసులు ఉషారాణి, కవితలు విద్యార్థినులకు కొన్ని మార్షల్స్ ఆర్ట్స్ మెళకువలు నేర్పించారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థినులు వాడాల్సిన టెక్నిక్‌లను వారికి నేర్పించారు. విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని, ప్రతి ఒక్క విద్యార్థినీ దిశ యాప్‌ను తమ మొబైల్‌లో ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు వెంటనే దిశ యాప్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థినులు బయటకు వెళ్ళేటప్పుడు మగవారి నుండి ఏమాత్రం భయపడకుండా మనల్ని మనం కాపాడుకునేందుకు సెల్ఫ్ డిఫెన్స్ చేయాలని సూచించారు. ఎవరైనా ఈవ్-టీజింగ్‌కు పాల్పడితే అలాంటి వారిపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, వీటి కోసం ప్రత్యేకంగా పోలీసు స్టేషన్లలో మహిళా విభాగాలలో మహిళా పోలీసులు అందుబాటులో ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో వర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎస్. చిన్నరెడ్డయ్య, ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-4 ఆఫీసర్ డా. శ్రీప్రియ, గుడుపల్లె పోలీసు పరిధిలోని 10 మంది మహిళా కానిస్టేబుల్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Unit - IV - ( Girls )


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Unit - IV - ( Girls )